కర్నూలు | నంద్యాల
వార్త
1 మే 2025 గురువారం పేజీలు 4

## ఘనంగా బసవేశ్వర స్వామి.. జయంతి



**ఆదోని ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** జగజ్యోతి బసవేశ్వర జయంతి సందర్భంగా ఆదోని బైపాస్ లోని బసవేశ్వర సర్కిల్ ప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. బసవేశ్వర స్వామి విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తూ, ఆయన సేవలను, ఆత్మవిశ్వాసాన్ని, సామాజిక సమానత్వ పట్ల ఆయన పోరాటాన్ని ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు విట్టా రమేష్ మాట్లాడుతూ బసవేశ్వర స్వామి చూపిన మార్గం నేటి సమాజానికి అత్యంత అవసరం. కయకా వే కైలాస అనే సిద్ధాంతంతో ఆయన శ్రమను దైవత్వంగా మార్చిన మహోన్నత నాయకుడు అన్నారు. కులమ తాలతో లేని సమాజాన్ని ఊహించిన బసవేశ్వరుడు, హక్కుల కోసం పోరాడిన తొలి సమాజసంస్కర్త అని తెలిపారు. ఈ దేశ యువత ఆయన సిద్ధాంతాలను పాటించాలి అని బిజెపి పార్టీ బసవేశ్వరుని స్ఫూర్తిగా తీసుకుని సామాజిక న్యాయం కోసం పోరాడుతుంది అని అన్నారు. అనంతరం కర్నూలు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఆదూరి విజయ్ కృష్ణ మాట్లాడుతూ బసవేశ్వర స్వామి స్థాపించిన ఖిఅనుభవ మంటపఖి తత్వంలో ప్రతి ఒక్కరికి మాట్లాడే హక్కును కల్పించడం ద్వారా ప్రజాస్వామ్యానికి మార్గదర్శకుడయ్యారు అని అన్నారు. సమానత్వం నైతికత, వృత్తినీతి, సేవా దృక్పథం ఆయన బోధనలు అని వివరించారు. బిజెపి పార్టీ ఆయన విధానాలను అనుసరించి, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణంలో కొనసాగుతుంది ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదోనిలోని ప్రజల ఆశీర్వాదంతో బసవేశ్వరుని మార్గాన్ని అనుసరిస్తూ సత్యం, సేవ, సమానత్వం కోసం కృషి చేస్తాం." అని తెలిపారు బసవేశ్వర స్వామి సూత్రాలను నేటి యువతలోకి తీసుకెళ్లే దిశగా బిజెపి పార్టీ పలు కార్యక్రమాలు చేపట్టనున్నదని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రమాకాంత్, వాల్మీకి సాయి ప్రసాద్, శ్రీనివాస్ ఆచారి, మాలేకర్ శ్రీనివాస్, తోపీ నాగార్జున, చెన్న బసప్ప, లక్ష్మీనారాయణ, నాగరాజు, రమేష్ ఆచారి, శ్రీకాంత్, అంజయ్ కుమార్, నరసింహ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## అవుకులో.. గాలి వాన బీభత్సం

- ఈదురు గాలులకు నేలకొరిగిన ఎగ్జిబిషన్
- తప్పిన ప్రాణపాయం
- ఇళ్ల పై పడ్డ భారీ చెట్లు
- పిడుగుపడి 5 గొర్రెలు మృతి
- వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం



**అవుకు, ఏప్రిల్30, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. బుధవారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ఇళ్ల పై, ప్రధాన రహదారుల పై భారీ చెట్లు నేలకొరిగాయి. అదే విధంగా చెన్నంపల్లెలో పిడుగుపడి 5 గొర్రెలు మృతి చెందాయి. ఈదురు గాలులతో కూడిన వర్షానికి అవుకులోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నందు వంద సంవత్సరాల నాటి భారీ చెట్లు నేలకొరిగాయి. అవుకులో వేసిన ఎగ్జిబిషన్ కూడా నేలకొరిగింది. సమయానికి అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రాణహాని తప్పింది. ప్రధాన రహదారి పై భారీ వృక్షాలు నేలకొరగడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను తొలగించే చర్యలు చేపట్టి వాహనాల రాకపోకలను సాగేలా చర్యలు చేపట్టారు.





## రెడ్ క్రాస్ బ్రాండ్ ఇమేజ్ పెంచండి : జిల్లా కలెక్టర్

**కర్నూలు, ఏప్రిల్ 30, ప్రభాత వార్త :** రెడ్ క్రాస్ సేవలను ఇంకా విస్తరింపచేసి, రెడ్ క్రాస్ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా సభ్యులకు సూచించారు.. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రెడ్ క్రాస్ సొసైటీ బ్రాండ్ ఇమేజ్ ను పెంచే చర్యలు తీసుకోవాలని, అందుకు తగ్గట్లు సేవలను విస్తరించాలని సభ్యులకు సూచించారు. పాఠశాలల్లో పిల్లల కు ఫస్ట్ ఎయిడ్ , సి పి ఆర్ నేర్పించే చర్యలు తీసుకోవాలని, మెడికల్ క్యాంప్ లు నిర్వహించాలని సూచించారు.. రాష్ట్రంలోనే మొట్టమొదటి స్కిన్ బ్యాంకు పూర్తి స్థాయిలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సభ్యులను ఆదేశించారు..తల సేమియా రోగులకు రక్తం, మందుల సరఫరా , బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ కు అవసరమైన చర్యలు , జన ఔషధీ దుకాణం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని సభ్యులకు సూచించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి స్కిన్ బ్యాంకు పూర్తి స్థాయిలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సభ్యులను ఆదేశించారు..తల సేమియా రోగులకు రక్తం, మందుల సరఫరా , బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ కు అవసరమైన చర్యలు , జన ఔషధీ



దుకాణం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని సభ్యులకు సూచించారు. ఈ అంశాలపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ సూచించారు.. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే జీ గోవిందరెడ్డి, వెంకటకృష్ణ సెక్రటరీ లు రెడ్ క్రాస్ సంస్థ తరఫున బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించి అవసరార్థులకు అందించే అందించే చర్యలు, కంటి శుక్లాలు , ఆర్గాన్ డొనేషన్లు చేసే చర్యలు తీసుకుంటున్నామని, వారి పిల్లలకు చదువు విషయంలో అండగా ఉంటున్నామని, శబరిమల అయ్యప్ప భక్తులకు మరియు శ్రీశైలం నడకదారి లో వెళ్లే భక్తులకు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, డిఎం అండ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో పల్స్ పోలియో, లెప్రసీ, ఎయిడ్స్ అవేర్నెస్ ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తున్నామని, స్కూల్ పిల్లలకు ఆరోగ్య విషయాలపై పోటీ పరీక్షలు నిర్వహించి వారిని అభినందించే చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కు వివరించారు. సమావేశం లో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేజీ గోవిందరెడ్డి, సెక్రటరీ వెంకటకృష్ణ (రిటైర్డ్ రెవెన్యూ డివిజనల్ అధికారి) మెడికల్ ఆఫీసర్ రామచంద్ర రావు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

## రక్తనిధి నిల్వకేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టరు

**నంద్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి**

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేస్తున్న రక్తనిధినిల్వకేంద్రాన్ని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి పరిశీలించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని కెసికెనాల్ కాంపౌండులోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో రక్తనిల్వ కేంద్రం ఏర్పాటు కోసం పునరుద్ధరించిన భవనాన్ని జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నంద్యాల జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్‌సొసైటీ ఆధ ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిల్వ కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందన్నారు. ఈ మేరకు పునరుద్ధరించిన భవనాన్ని కలెక్టరు పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేశారు. రక్తనిల్వకేంద్రాన్ని త్వరలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత ఇంజనీరు, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందిని ఆదేశించారు. రక్తనిల్వ చేసిన యంత్రాలను కలెక్టరు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కమిటీ వైస్‌చైర్మన్ మారుతికుమార్, కోశాధికారి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ఉస్మాన్, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.



## యల్లావత్తుల సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న జెసి విష్ణుచరణ్

**రుద్రవరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండల పరిధిలోని బీరవోలు గ్రామంలో నిర్వహించిన ఆన్‌లైన్ రీసర్వే రికార్డులను యల్లావత్తుల సచివాలయంలో బుధవారం జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ రీసర్వే రికార్డులను క్రమం తప్పకుండ నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. రెండవ విడత రీసర్వేలో భాగంగా కొండమాయపల్లె,



ఆర్.నాగులవరం గ్రామాలను ఎంపిక చేశారన్నారు. రీసర్వేలో రైతులకు ఎలాంటి అవకతవకలు ఇబ్బందులు లేకుండ పటిష్ఠంగా రీసర్వే నిర్వహించాలని సూచించారు. ఈయన వెంట తహశీల్దారు మల్లికార్జునరావు, డిప్యూటీ తహశీల్దారు చంద్రశేఖరయ్య, సర్వేయరు రమణ, విఆర్ఓ యువకాంత్, సర్వే ఇన్‌సెప్క్టర్ శ్రీరాంమోహన్, సర్వే డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ చెన్నయ్య, సచివాలయ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర క్యాబినెట్ నిర్ణయం ఆనందకరం

-ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు విద్య, ఏప్రిల్ 30, ప్రభాతవార్తః** జనాభా లెక్కలతో పాటు కులగణను చేపట్టెందుకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడంపై కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. సర్వేలకు బదులుగా పారదర్శకంగా కులగణన ను చేపట్టి జనాభా లెక్కల్లో కులగణనను చేరుస్తు నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నా మన్నారు. దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు కులగణనతోనే అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. కులగణన జరిగినప్పుడే బీసీ కులాల వారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మరింత అభివృద్ధి చెందుతారని ఎంపీ తెలిపారు.

## శ్రీమఠంలో ఘనంగా.. చందన ఉత్సవం

- అక్షయ తృతీయ వేడుకలు నిర్వహించిన పీఠాధిపతి
- వివిధ బృందావనాలకు గంధలేపనం
- భక్తులకు అనుగ్రహ సందేశం
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**మంత్రాలయం,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో చందన ఉత్సవం వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా పీఠాధిపతి స్వామివారి బృందావనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంగళ వాయిద్యాలు,మేళతాళాల మధ్య మృత్తికను శ్రీమఠానికి తీసుకువచ్చారు.మృత్తికకు విశేష పూజలు నిర్వహించి మూల బృందావనం, మంచాలమ్మ, ప్రాణదేవరు,రుద్రదేవుళ్ళకు అప్లై చేశారు.సంంసస్కృత పాఠశాల విధ్యార్థులకు న్యాయసుధ మంగళంపై వివరించారు.అనంతరం మంగళ హారతులు ఇచ్చి భక్తులను ఆశీర్వదించారు.భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి,మేనేజర్‌లు వెంకటేష్‌జోషి,సురేష్ కోణాపూర్,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పిఆర్ఓ వ్యాసరాజాచారి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**అవుకు, ఏప్రిల్30, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని గోకులదిన్నె గ్రామంలో బుధవారం జరిగిన పెద్దమ్మ జాతరలో బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డిలు గ్రామానికి చేరుకోగానే గ్రామ వైసీపీ నాయకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పదవీవిరమణ చేసిన డిపిఓకు వీడ్కోలు

**నంద్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి**

సుదీర్ఘకాలం క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా డిపిఓ షేక్‌జమీఉల్లా విధులు నిర్వహించి పదవీవిరమణ పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని నేషనల్ పిజి కళాశాలలోని సమావేశపు హాలులో ఏర్పాటుచేసిన డిపిఓ జమీఉల్లా పదదవీవిరమణ వీడ్కోలు సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లో కొలువుదీరిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీవిరమణ అనివార్యమన్నారు. నంద్యాల జిల్లాలో పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విస్తృత సేవలు అందించారన్నారు. ప్రధానంగా శ్రీశైలం, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాది ఉత్సవాలు, గత నాలుగునెలల నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో పాల్గొని పారిశుద్ధచర్యలు ముమ్మరం చేసి ముందుండి నడిపించారని కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిషత్ సిఇఓ నాసరరెడ్డి, డిప్యూటీ సిఇఓ సుబ్బారెడ్డి, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, డిఎల్‌డిఓ శివారెడ్డి, తదితరులు జిల్లా పంచాయతీ అధికారి జమీఉల్లా చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పదవీవిరమణ పొందిన జిల్లాపంచాయతీ అధికారికి జిల్లా కలెక్టర్, తదితర అధికారులు పూలమాలలువేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.




## ప్రశాంతంగా సాగిన నంద్యాల.. కౌన్సిల్‌సమావేశం

- వైఎస్ఆర్ నగరల్ 3ఎకరాల కబ్జా స్థలం కాపాడండి
- సాయిబాబానగర్ 40 అడుగులరోడ్డు 60 అడుగులకు అభ్యంతరం
- ఆర్‌ఎఫ్‌రోడ్డు, బైరమల్‌వీధి, బంగారు దుకాణాల ప్రాంతాల్లో వెడల్పుచేయండి
- పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టండి
- ఇంటిపన్నుల పెంపుపై పునరాలోచించండి



**నంద్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి**

చాల ఏళ్ల తర్వాత నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఆరోపణలు, ప్రత్యారోపణలు, అవమానాలు లేకుండ ప్రశాంతంగా సాగింది. నంద్యాల మున్సిపల్ కౌని ్సల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా ఆధ్వర్యంలో బుధవారం ప్రశాంతంగా జరిగింది. కౌన్సిల్ అజెండా ప్రారంభానికి ముందు పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా రెండు నిమిషాలు కౌన్సిల్ సభ్యులు, అధికారులు, పాత్రికేయులు మౌనం పాటించారు. అనంతరం అజెండాలో అన్ని అంశాలు ఒకే చేశారు. సాయిబాబానగర్‌లో 40 అడుగుల రోడ్డు 60 అడుగులు చేయాలని కౌన్సిల్‌లో పెట్టడంతో కౌన్సిలర్ కృష్ణమోహన్ అభ్యంతరం చెప్పారు. ఒకరికి లాభం చేకూర్చే విధంగా చేయవద్దని, ఆ ప్రాంతంలో ఎందరో పేద ప్రజలు రోడ్డున పడతారన్నారు. కొందరి అభ్యర్థన మేరకే చేస్తున్నామని అధికారులు సమాధానమిచ్చారు. పట్టణంలో ఆర్ ఎఫ్ రోడ్డు, బైరమల్ వీధి, బంగారు దుకాణాల ప్రాంతాల్లో రద్దీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ ప్రాంతాలో రోడ్డు వెడల్పుచేయాలని సభ్యులు అన్నారు. గతంలో ఎన్జీఓ కాలనీలో మానవతా దృక్పథంతో 60 అడుగుల రోడ్డును 30 అడుగులకు కుదించిన అంశాన్ని సభ్యులు గుర్తు చేశారు. నెల రోజుల్లో సాయిబానగర్ సమస్యపై ఆలోచన చేయాలని సూచించారు.నంద్యాలలో ప్రభుత్వ స్థలాలు కబ్జాకుగురవుతున్న పటి ్టంచుకోలేదని సభ్యులు సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వైఎస్ఆర్ నగర్ ఏర్పాటు తర్వాత మూడు ఎకరాల మిగులు భూమి ఉన్న విషయం వాస్తవమేనన్నారు. కొందరు వ్యక్తులు మూడు షెడ్లు వేసినట్లు గుర్తించామని, వెంటనే షెడ్లు తొలగించి అన్యాక్రాంతం కాకుండ చేస్తామన్నారు. కోఆప్షన్ సభ్యులు సలాముల్లా మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో దుకాణం బాడుగలు బయటికంటె మున్సిపల్ దుకాణాల బాడుగలు అధికంగా ఉన్నాయని అన్నారు. అలాగే ఇంటిపన్నులు ప్రతి ఏడాది 15శాతం పెంచడం వల్ల ప్రజలు ఇబ ్బందులు పడుతున్నారని కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. అధికారులు సమాధానమిస్తూ ప్రతి ఏడాది వ్యాల్యూషన్ ప్రకారం ఇంటి పన్నులు పెరగడం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రక్రియ అన్నారు. అధికారులు ఇంటిస్థలాల ధరలు పెరిగినట్లు గానే మున్సిపల్ పన్నులు పెరుగుతాయని చెప్పడం విశేషం. పారిశుద్ధ్యసమస్యను కొందరు కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. నంద్యాల 42వ వార్డులో శానిటేషన్ సమస్య అధికంగా ఉందని సభ దృష్టికి తెచ్చారు. అధికారులు మాట్లాడుతూ నంద్యాలకు కొన్ని గ్రామాలు కలపడంతో పారిశుద్ధ్యసమస్య తలెత్తిందన్నారు. ప్రస్తుతం 500 సిబ్బంది అవసరముంటే 420మంది మాత్రమే ఉన్నారన్నారు. త్వరలో పారిశుద్ధ్యసమస్యలను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. కౌన్సిలర్ అబ్దుల్‌మజీద్ మాట్లాడుతూ ప్రతి కౌన్సిల్‌లో మరుగుదొడ్డి సమస్య తీసుకువస్తున్నా ఫలితం లేదన్నారు. ప్రభుత్వం అనుమతి ఇస్తే కొన్ని సంఘాల చేయూతతో కట్టించుకుంటామని కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. సమస్య పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. 8వ వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ రోడ్డు వేస్తామని ఇంటిముందు మెట్లు పగలగొట్టి ఇంతవరకు రోడ్లు వేయలేదని కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. స్పందిస్తూ వారం లోపు రోడ్డుపనులు చేస్తామని అధికారులు తెలిపారు. రెవెన్యూ అధికారులపై ఆరోపణలు అధికంగా వస్తున్నాయని రాకుండ చూసుకోవాలని సూచించారు. నంద్యాల పట్టణంలో పలు ప్రాంతాల్లోని సమస్యలను పరిష్కరించాలని కౌన్సిలర్లు కోరారు.

## సిపిఎం నాయకుడుని పరామర్శించిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు,ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో బుధవారం సిపిఎం నాయకుడు తన ఇంటి వద్ద బెస్త రాజు విధ్యుత్ మరమ్మత్తు చేస్తుండగా ప్రమావశాత్తు విధ్యుత్‌శాక్ కొట్టడంతో తీవ్రగాయాలకు గురి అయ్యారు. వెంటనే అతనిని ప్రభుత్వ వైద్యశాలకు చికిత్సలు చేయించారు. ఈ విషయం తెలిసిన వెంటనే నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య కొణిదేలకు వెళ్ళి పరామర్శించి మనోధైర్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో స్తానక నాయకులు పాల్గొన్నారు.



## గోరంట్లమాధవ్ నోరు అదుపులో పెట్టుకో

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరరావు యాదవ్



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్తః** రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి బెయిల్‌పై విడుదల అయిన మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ తన నోరును అదుపులోపెట్టుకోవాలని రా ష్ట్రముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడుపై నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే పరిస్థ్ితి లేదని ఇందుకు మూల్యం చెలి ్లంచుకోవాల్సి ఉంటుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వర్‌రావు యాదవ్ హెచ్చరించారు. బుధవారం టిడిపిపార్టీ కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ నాయకుల మాటలు, వారి వికృత చేష్టాలు వారి నాయకుడు జగన్‌రెడ్డి నుంచి నేర్చుకున్నట్లు ఉన్నారన్నారు. శ్రీమతి భారతమ్మపై టిడిపి కార్యకర్తల కిరణ్ అసభ్యకరమైన మాటలు మాట్లాడడంతో కిరణ్‌ను వెంటనే టిడిపి నుండి సస్పెండ్ చేసి కేసు నమోదుచేసి వెంటనే అరెస్టు చేశారని తెలిపారు. మహిళలకు గౌరవం ఇచ్చే పార్టీ టిడిపి అన్నారు. వైసీపీ ప్రభుత్వ హాయంలో ఉన్నత పదవుల్లో ఉన్నమంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు టిడిపి పనిచేస్తున్న పనిచేస్తున్న మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడితే జగన్ శునకానందం పొందారని ఆ విషయాన్ని ఏవరు మరిచిపోలేదని గుర్తుచేశారు. బిసీ నాయకుడిగారాజకీయాల్లో ఎదిగి ఎంపీ అయిన గోరంట్ల మాదవ్ హుందా తనాన్ని ప్రతి సారి జగన్ మెప్పుకోసం దిగజార్చుకుంటున్నారని అయితే వైసీపీ నాయకులే గోరంట్లమాదవ్‌ను సమాజానికి నగ్నంగా చూపించిన విషయం మరిచిపోకూడదని సూచించారు. కార్యక్రమంలో మాల కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్,మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్, పి హనుమంతరావు చౌదరి, రజక రాంబాబు, మందా అఖిల్, జలీల్ బాష, రెడ్డిపోగు బజారన్న, షేక్షావలి, పౌలు రాజ్, వెంకటేష్, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

# బాల్యవివాహం చేస్తున్న వారిపై రుద్రవరంలో కేసునమోదు

**– మైనర్‌బాలికను చైల్డ్ కమ్యూనిటీ ఆఫీసరు ముందు హాజరుపరుస్తామన్న సిడిపిఓ**

**రుద్రవరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



బాల్యవివాహం చేస్తున్న వారిపై స్త్రీశిశుసంక్షేమశాఖ అధికారిణి ఫిర్యాదుమేరకు రుద్రవరం పోలీస్‌స్టేషన్లో బుధవారం కేసు నమోదైంది. ఆత్మకూరు మండలం కురుకుంద గ్రామానికి చెందిన మైనర్‌బాలికకు మండలకేంద్రమైన రుద్రవరానికి చెందిన అబ్బాయితో మండలపరిధిలోని అటవీతీరప్రాంత సమీపంలోని వివాహం జరుగగా అందిన సమాచారం మేరకు ఆళ్లగడ్డ సిడిపిఓ తేజోశ్వరి అక్కడి చేరుకుని విచారణ జరిపి బాల్యవివాహం చేస్తున్నట్లు గుర్తించారు. ఈ అంశంపై ఫిర్యాదు చేయడంతో అబ్బాయి, అతని తల్లిద ండ్రులపై, అమ్మాయి, ఆమె తల్లిదండ్రులపై కేసు నమోదు చేసినట్లు రుద్రవరం ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. అనంతరం సిడిపిఓ తేజోశ్వరి మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యానేరమన్నారు. బాల్యవివాహాలు చేయరాదని అవగాహన కల్పిస్తూ ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహిస్తున్నా ప్రజల్లో స్పందనలేదన్నారు. ఇలా చేస్తే పిల్లల జీవితాలు నాశనమవుతాయన్నారు. బాలురకు 21, బాలికలకు 18 సంవత్సరాలు పూర్తి కావాలన్నారు. కనీస పెళ్లివయసు వచ్చిన తర్వాతనే పెళ్లిళ్ల చేయాలని ఆమె తల్లిదండ్రులకు సూచించారు. గుట్టకొండనరసింహస్వామి గుడి వద్ద జరుగుతున్న బాలయ్య వివాహాన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిలిపివేశామన్నారు. బాలికను చైల్డ్ కమ్యూనిటీ ఆఫీసరు ముందు హాజరుపరుస్తామని సిడిపిఓ తెలిపారు. ఈమె వెంట అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, విఆర్ఓలు సంజీవరెడ్డి, నాగనరసింహుడు, పోలీసుసిబ్బంది, అంగన్‌వాడీసిబ్బది, సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా బసవ జయంతి వేడుకలు

**ఎమ్మిగనూరు రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



ఘనంగా బసవ జయంతి వేడుకలను ఎమ్మిగనూరు పట్టణంలో తేరు బజారు నందు శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప దంపతులు భక్తిశ్రద్ధలతో పూజలు, నైవైద్యాలు సమర్పించారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా బసవ జయంతి వేడుకలను అన్నదాన కార్యక్రమము భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ హాజరై, బసవేశ్వరస్వామి ని దర్శించుకొని అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డీ. నజీర్ అహమ్మద్, రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి, చేనేత జిల్లా అధ్యక్షులు యం.కె. శివ ప్రసాద్, జిల్లా అధికారం ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్, నందవరం మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శి కరే రాము, పట్టణ కార్యదర్శులు గోరువయ్య మాబాషా, జెరుబండి రఘువీరా, చంద్రశేఖర్,

## నేటి నుండి కళారాధన ఉచిత వేసవి శిక్షణ శిబిరం



**నంద్యాల టెక్కె, 30 ఏప్రిల్, ప్రభాతవార్త:**

నంద్యాల కళారాధన ఆధ్వర్యంలో మే1వ తేది గురువారం నుండి ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్నట్లు కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డా.సి.మధుసూదన్‌రావు, డా.జి.రవికృష్ణ, కో ఆర్డినేటర్ రంగనాథ్‌లు తెలిపారు. కళారాధన కార్యాలయంలో శిక్షణ ఇచ్చే కోచ్‌లతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ శిక్షకులు క్రమశిక్షణతో బాలలకు కళలలో సాధన చేయించాలని వారిలో లలిత కళల పట్ల ఆసక్తిని పెంపొందించి వారిలో ఉన్న సృజనాత్మక శక్తుల్ని గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. శిబిరంలో శాస్త్రీయ నృత్యం, సంగీతం, ఆధునిక నృత్యం, లలిత సంగీతం, వాద్య సంగీతం, వెంట్రిలాక్విజం, చిత్రలేఖనం, చక్కటి చేతివ్రాత తదితర అంశాలలో 22మంది కోచ్‌లతో శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 31 వతేదిన జరిగే ముగింపు ఉత్సవంలో బాలబాలికల ప్రదర్శన ఉంటుందని శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసాపత్రం ఇవ్వడం జరుగుతుందని అన్ని అంశాలలో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. క్రీడలు, కళలు బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులలో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయని బాలలు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇతర వివరాలకు 8309735050, 9959307424 న ంబర్లలో సంప్రదించవచ్చని వారు తెలిపారు.

## పండ్ల తోటలకు సబ్సిడిని సద్వినియోగం చేసుకోండి



**ఆస్పరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** పండ్ల తోటలకు ప్రభుత్వం అంధించే 100శాతం సబ్సిడినీ చిన్న సన్న కారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపిడీ పక్కీరప్ప తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలోని కార్యాలయంలో ఏపివో రామకృష్ణ ఆధ్వర్యంలో క్షేత్ర సహాయకులు సాంకేతిక నిపుణలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పండు తోటలు సాగు చేసి రైతులు లాభాలు పొందాలన్నారు, నిమ్మ, జామ, సపోటా, దానిమ్మ, మామిడి కొబ్బరి, సీతాఫలం, తైవాన్, జామ, ఈని, మునగ, గులాభి, సాగు, చింత, అపిల్బేర్ పండ్ల తోటలకు రైతులు ముందుకు రావాలన్నారు. ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులందరు ఈ పండ్ల తోటలకు అర్హులన్నారు. వందశాతం రాయితీ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈసి నూర్జాహాన్, టెక్నికల్ అసిస్టెంట్లుచ ఫీల్డు అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**– ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య**

**బనగానపల్లె, ఏప్రిల్30, ప్రభాతవార్త:** మే డేను కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్మికులు నియోజకవర్గ కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఏఐటీయుసీ కార్యాలయంలో సుంకయ్య పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ ్ట, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు హాస్పిటల్, మున్సిపల్, వివిధ ప్రభుత్వరంగ సంస్థల్లోని కార్మికులకు, స్కీమ్ వర్కర్స్, ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం, స్కూల్ స్వీపర్స్ నంద్యాల జిల్లా కేంద్రంలో ఎస్పీవైరెడ్డి ఆగ్రో కెమికల్ ఫ్యాక్టరీ జిల్లా వా ్యప్తంగా ఉన్న విజయ పాలడైరీలో పనిచేస్తున్న కార్మికులకు పని, భద్రత కల్పించి తొలగించిన కార్మికులను ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆయన తెలిపారు. కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సె క్రటరీ శివబాలకృష్ణ, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, నందా ్యల రైతు సంఘం అధ్యక్షులు సోమన్న, ఆటో యూనియన్ నాయకుడు నాగాంజనేయులు, రమేష్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా అయేషా సిద్ధిఖా మదరస వార్షికోత్సవం

**: విద్యార్థులకు బహుమతులు అందజేసిన సీబియన్ ఆర్మీ మండల అధ్యక్షుడు ముల్లా. మొయిన్...**

**హోళగుంద ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన హోళగుంద లోని అయేషా సిద్ధిఖా మదరస విద్యార్థులకు మదరస వార్షిక దినోత్సవం సందర్భంగా సిబియన్ ఆర్మీ మండల అధ్యక్షుడు ముల్లా.మొయిన్ షీల్డ్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా సిబియన్ ఆర్మీ మండల అధ్యక్షుడు ముల్లా.మొయిన్ మాట్లాడుతూ ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆదేశాలతో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. అయేషా సిద్ధిఖా మదరస విద్యార్థులు ఇటీవల నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచారని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆధ్యాత్మిక భావాన్ని అలవర్చుకోవాలని, అన్ని రంగాల్లో రాణించి మండలానికి మంచి గుర్తింపు తేవాలని అన్నారు. మదరస నిర్వాహకులు అబూబకర్ సల్ఫీ మదర్స లో విద్యనభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ, విద్యార్థులకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మదరస నిర్వాహకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, తెదేపా నాయకులు అబ్దుల్ సుబాన్, అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక విప్ల కారుడు బసవన్న

**– సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు ఆవుల బసప్ప**

**ఆదోనిలీగల్, ఏప్రిల్30, ప్రభాతవార్త;**



సాంస్కృతిక విప్లవకారుడు బసవన్న అని ఈ యుగం నాది అని తెలిపిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు అని సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు ఆవుల బసప్ప పేర్కొన్నారు. బుధవారం స్థానిక నైస్ అకాడమీలో మహాకవి శ్రీశ్రీ మరియు విశ్వ గురువు బసవన్నల జయంతి సభ సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. బసవేశ్వరుడు కులమతాలకు అతీతంగా సమాజ గమనాన్ని మార్చడానికి ఎంతో కృషి చేశాడని సాహితీ స్రవంతి డివిజన్ అధ్యక్షులు డాక్టర్ సక్కిరి భాస్కర్ పేర్కొన్నారు. బసవన్న కేవలం ఆధ్యాత్మికవేత్త మాత్రమే కాదని, ఒక సంఘసంస్కర్త అని సాహితీ స్రవంతి డివిజన్ కార్యదర్శి స్వయంప్రభ అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ షేక్షావలి, నాగమణి, రామలక్ష్మి, మహాదేవి, ఓంకార్, నల్లారెడ్డి, రాజశేఖర్, నరసప్ప పాల్గొన్నారు. పలువురు తమ కవితా గానాన్ని వినిపించి సభను అలరింపజేశారు.

## విద్యార్థి దశ నుంచే దైవిక జ్ఞానం అవసరం

**– దైవ సేవకుడు సహోదరుడు ఆగిపోగు తిమోతీ**




**ఆదోనిలీగల్, ఏప్రిల్30, ప్రభాతవార్త;** విద్యార్థి దశ నుంచే దైవిక క్రమం చాలా అవసరమని సీయోను ప్రార్థన మందిరం దైవ సేవకుడు సహోదరుడు ఆగిపోగు తిమోతీ అన్నారు. గత మూడు రోజులుగా జరుగుతున్న విరామ బైబిల్ పాఠశాల (వీబీఎస్) వేసవి తరగతులు బుధవారం ప్రశాంతంగా జరిగింది. క్రీస్తు యేసు యొక్క మంచి సైనికుడు అనే అంశంపై చిన్నారులకు కథలు, పాటలు బోధించారు. చిన్నప్పటి నుంచి వారికి దైవికమైన క్రమంలో ఉంటే పెద్దవారైనప్పుడు చెడు వ్యసనాలకు బానిసలు కారని తెలిపారు. ఆయన తన జీవితం ద్వారా విశ్వాసులందరూ మంచి సైనికులుగా ఉండాలని కోరారు. హైదరాబాద్ నుంచి వచ్చిన హెబ్రోను సహోదరీలు క్రైస్తవ కథలు వినిపించారు. సాయంత్రం పప్పెట్ సో ద్వారా వారిని అలరించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు రమేష్, సామేల్, జాషువా, రాజ్‌కుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ప్రధానాచార్యులు వివిఎస్ కుమార్



**కర్నూలు విద్య, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** క్లస్టర్ ఇంచార్జీ వీసి వెంకటబసవరావు ఆదర్శ ప్రధానాచార్యులు డా.వివిఎస్ కుమార్ అని రాయలసీమ యూనివర్సిటి వీసి, క్లస్ట ర్ యూనివరి ్సటి ఇంచార్జ్ వీసీ ఆచార్య వి వెంకట బసవరావు పేర్కొన్నారు. బుధవారం క్లస్టర్ యూనివర్సిటి సిల్వర్ జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, క్లబ్ సిబ్బంది ఆద్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.వివి సుబ్రమణ్యకుమార్ సేవా వివరణ (సూపరన్యూయేషన్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. సమావేశానికిముఖ్య అతిథిగా క్లస్టర్ యూనివరి ్సటి ఇంచార్జ్ వీసీ ఆచార్య వి వెంకట బసవరావు హాజరయ్యారు. ఈసంద ర ్భంగా వీసీ మాట్లాడుతూ అధ్యాపక వృత్తి అందరు చేపడతారని కానీ బోధన, బోధనేతర సిబ్బంది ప్రతి ఒక్కరు హర్షించే విధంగా పరిపాలన సాగించాలంటే ఒక సుబ్రమణ్యకుమార్‌కే చెందుతుందని ఆయన నాలుగు సంవత ్సరాలు ప్రిన్సిపాల్‌గా దిగ్విజయంగా సేవలు అందించడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఆయన శేష జీవితం ఆనందంగా గడపాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని కోరారు. క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రర్ డా.కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్శిటి సిల్వర్‌జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎలాంటి వివాదాలకు తావులేకుండా బాద్యతలు నిర్వహించిన సుబ్రమణ్య కుమార్ లాంటి పరిపాలన అధ్యక్షులు అరుదుగా ఉంటారని ఆయన సేవలను కొనియాడారు. తెలుగుశాఖ అధ్యాపకురాలు డా.ఎం ఫమిదా బేగం ఆమె శిష్యుడు ఎస్ ఖాజా రచించిన అంకురం కవిత సంపుటి పుస్తకాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.వివి సుబ్రమణ్యకుమార్‌కు అంకితం చేశారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులు, విశిష్ట అతిథులు పాల్గొని డా.సుబ్రమణ్య కుమార్ భవిష్యత్తు జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ మహబూబ్ బాషా, శివారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.బి దేవికారాణి, అధ్యాపకులు అక్తర్ బాను, పార్వతి, అనుషా, విమల, వెంకటన్న, సురేష్‌కుమార్, వివిఎస్ కుమార్ కుటుంబ సభ్యులు, స్టాఫ్ సెక్రెటరీ రాఘవేంద్రారెడ్డి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతి విద్యార్థి సమ్మర్ ఓరియేంటేషన్ పోగ్రామ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**బనగానపల్లె, ఏప్రిల్30, ప్రభాతవార్త:**

పట్టణంలోని బనగానపల్లె శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ ఓరియేంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత ఉపాధ్యాయులు ఎం.శ్రీరాములు హాజరయ్యారు. అలాగే కార్యక్రమానికి ప్రియదర్శిని స్కూల్‌కు చెందిన 15 మంది విద్యార్థినిలు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీరాములు మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో పెద్దలను, గురువులను గౌరవిస్తూ తమ జీవితాన్ని భవిష యత్తులో మంచిగా మలుచుకొనుటకు గ్రంథాలయాల ద్వారా జ్ఞానాన్ని పెంచుకొని భవిష్యత్‌లో మంచి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని విధిగా సందర్శించి పుస్తక పఠనంతో జ్ఞానవంతులుగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కార ్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, బీసీజీ ఆర్గనైజర్లు రామాంజనేయులు, జి.వి.శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అసిస్టెంట్ నియమించాలి.

**ఆదోని రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త.** కపటి గ్రామంలో డిజిటల్ అసిస్టెంట్ను నియమించాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ కి ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదోని మండల అధ్యక్షుడు గుమ్మల రాజేంద్ర వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కపాటి గ్రామంలో గత నెల రోజులుగా డిజిటల్ అసిస్టెంట్ లేకపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని డిజిటల్ అసిస్టెంట్ ను నియమించాలని కోరారు ఈ కార్యక్రమంలో గుమ్మల ఉదయ్ కుమార్ గంధాల హరియారాజు గోనెపోగుల సుందరోజు తదితరులు పాల్గొన్నారు

## ఊరి బడి ఉనికి ప్రశ్నార్ధకం...

**ఆదోని ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు ఉంటాయా, పోతాయా అనేది ప్రశ్నార్థంగా మారిందని ఎస్టీయూ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జి.వీరచంద్ర యాదవ్ తెలిపారు .117 జీఓ రద్దు చేసి ఉన్నత పాఠశాలల నుంచి 3,4,5 తరగతులు వెనక్కి తీసుకురావాలనే ఉద్దేశంతో 1550 ఉన్నత పాఠశాలలో 1,2 తరగతులను చేర్చి ఒకటి నుండి పదో తరగతి వరకు ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తుందని ఆయన విమర్శించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలకు తల్లికి వందనం పరిమితం చేయాలని ఉపాధ్యాయ సంఘాల డిమాండ్ ను ప్రభుత్వము పరిగణనలోకి తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఇదే జీఓ కొనసాగితే గ్రామాల్లో బడులు ఉనికి ప్రశ్నార్థకం అవుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రాథమిక విద్యారంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు...

## గుండ్లకొండ వద్ద స్లూయిజ్ ఏర్పాటు చేసి సాగునీరు అందించాలి

**– రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి డిమాండ్**

**– రైతులతో సంతకాల సేకరణ**



**దేవనకొండ, ఏప్రిల్30, ప్రభాతవార్త;** మండలంలోని హంద్రీనీవాకు గుండ్లకొండ వద్ద స్లూయిజ్ ఏర్పాటు చేసి గ్రామాలకు సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని బండపల్లి గ్రామంలో రైతులతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం కరువుకు నిలమయ్యిందని, పాలకుల నిర్లక్ష్యంతో ఈ ప్రాంతానికి నిత్యం అన్యాయం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర కూడా చేపట్టి ఆందోళన చేయడం జరిగిందన్నారు. రైతులకు మేలు చేసేవిధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలన్ననరు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్కండేయులు, కౌలుట్లయ్య, అస్లాంబాషా, శ్రీరాములు, ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

## దేవనకొండ ఎంపీడీఓగా బి.వి.రమణరావు

**దేవనకొండ, ఏప్రిల్30, ప్రభాతవార్త;**



దేవనకొండ ఎంపీడీఓగా బి.వి.రమణరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ సూర్య నారాయణ పదోన్నతిపై అనంతపురం జిల్లాకు వెళ్లారు. కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో ఏఓగా పనిచేస్తున్న బి.వి.రమణరావు పదోన్నతిపై దేవనకొండకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తానని చెప్పారు.

## పాఠశాలల సామాగ్రి స్టాక్ పాయింట్‌ను పరిశీలించిన ఏపీసీ



**బేతంచెర్ల, ఏప్రిల్30, ప్రభాతవార్త:** 2025-2026 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విదా ్యర్థులకు అందించే స్కూల్ యూనిఫామ్, ఉచిత పుస్తకాల స్టాక్ పాయింట్‌ను ఏపీసీ హేమంత్ కుమార్ బుధవారం పరిశీలించారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఉన్నా విద్యార్థుల యూనిఫామ్‌ల నాణ్యతను పరిశీలించారు. అలాగే ప్రభుత్వం అందజేసే నోటు పుస్తకాలు, ఇతర పుస్తకాల నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ ్యక్తం చేశారు. ఆయనతోపాటు ఏఎంవో లలిత, ఎంఈవో సోమశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వీరాయిపల్లెలో పెద్దమ్మ జాతర

**బేతంచెర్ల, ఏప్రిల్30, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వీరాయిపల్లెలో గ్రామ దేవత పెద్దమ్మ పేరు మీద బుధవారం జాతర ఘనంగా జరిగింది. గ్రామ పెద్దల ఆధ్వర ్యంలో అమ్మవారికి అర్థరాత్రి నుండి వివిధ రూపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెల్లవారు జాము నుండే భక్తులు మొక్కుబడిగా బోనాలను మేళతాళాల మధ్య అమ్మవారికి సమర్పించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులతో గ్రామమంతా జనసందోహంగా మారింది. పలువురు ప్రముఖులు అమ్మవారి జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

## విద్యార్థులకు నీతికథలు వివరించిన గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ

**పగిడ్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**




పగిడ్యాల గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ విద్యార్థులకు నీతికథలు చదివించి వాటిలోని భావము వివరించారు. వేసవి పునశ్చరణలో బాగంగా బుధవారం గ్రంథాలయంలో మూడవ రోజు విద్యార్థులు పంచతంత్ర కథలు చదువుకున్నారు. పంచతంత్ర కథలలోని మూడు చేపల కథను గ్రంథాలయ అధికారిణి చదివి వినిపించారు. ఇందులో గల నీతిని వివరించారు. విద్యార్థులు బిన్నములు గురించ నేర్చుకున్నారు. లెక్కల విభాగంలో భిన్నములు ఎన్ని రకాలు ఒక బిన్నము నుంచి మరోక బిన్నము లోకి ఎలా మార్చాలి అని కె.సాయి కిషోర్ బాబు (బిఎస్సీ)వివరించారుఏ. పిల్లలు తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. క్యారమ్స్ క్రికెట్ ఆటలు ఆడుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొ న్నారు. విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ బిస్కెట్లు అందజేశారు.

# కోడుమూరులో వైభవంగా 892వ శ్రీ బసవేశ్వర స్వామి జయంతి వేడుకలు

**కోడుమూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ః** స్థానిక వీరశైవ లింగాయతీ దైవాచార సన్నిధిలో బుద్దవారం 892వ శ్రీ బసవేశ్వర స్వామి జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా స్వామి వేడుకలను వీరశైవకులు భక్తి శ్రద్దలతో జయంతి ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ స్వామి జయంతి సందర్భంగా స్థానిక భక్తులు భారీగా తరలొచ్చి స్వామి వారికి విశేషంగా పూజలను గావించారు. బసవ జయంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం శివలింగం, పార్వతి దేవి, సుబ్రమణ్యేశ్వరస్వామి, నందీశ్వరుడు విగ్రహాలకు మహారుద్రాభిషేకం, పంచద్రవ్యాభిషేకం వంటి ప్రత్యేక పూజలతో జయంతి ఉత్సవాలకు సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. అనంతరం



స్వామి వారి తీర్థ ప్రసాద వితరణలు జరిగాయి. సాయంత్రం శ్రీ బసవేశ్వర స్వామి చిత్ర పటాన్ని ప్రత్యేకంగా అలంకరించి పల్లకీ సేవను నిర్వహించారు. పట్టణ పురవీధుల గుండా ఈ ప్రదర్శన నిర్వహిస్తూ స్థానిక శ్రీరాముల దేవాలయంకు చేరుకొని అక్కడ శ్రీరాముల సన్నిధిల్లో కూడా వీర శైవ లింగాయుతులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రదర్శనలో శ్రీ బసవేశ్వర స్వామికి జై.. జై అంటూ భక్తిని చాటుకున్నారు. వీర శైవలింగాయుతులు ఎస్.జి శంకర్‌బాబు, వీరప్పశెట్టి, ఎస్.జి శ్రీకాంత్, బసప్ప, గాజుల క్రిష్ణమోహన్, చంద్రశేఖర్, ఆకుల రవి, ఆకుల కాశీవిశ్వనాథ్, ఆకుల ధనుంజయ, బలిజ నాగప్ప, పరమేష్, సంతోష్, ఆకుల ఆనంద్, చింతా నాగరాజు, బసవరాజు, చిప్పే దీపక్, ఎస్.జి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదవీ విరమణ సర్వసాధారణం

**చిప్పగిరి డాక్టర్ అఫ్రోజ్ జహన్**

**చిప్పగిరి, ఏప్రిల్, 30, ప్రభాతవార్త :** ఉద్యోగులకు పదవీ విరమణ సర్వసాధారణమని చిప్పగిరి ప్రభుత్వ డాక్టర్లు పార్వతమ్మ, అఫ్రోజ్ జహన్, పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో పదవి విరమణ చెందుతున్న పబ్లిక్ హెల్త్ నర్స్ బి, విమలాదేవి నీ ప్రభుత్వ డాక్టర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అంతా కూడా పూలమాల శాలవాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ 38 సంవత్సరాల సర్వీస్ కాలంలో విమలాదేవి విలువైన సేవలు ప్రజలకు అందించారని కొనియాడారు. వైద్యరంగంలో మహిళలకు, వృద్ధులకు, బాలింతలకు, గర్భవతులకు అనేక రకాల సేవలు అందించారని ఆమె చిప్పగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో అందరి సహకారం తీసుకుని విధులు సక్రమంగా చేసే వారన్నారు. మన ఆసుపత్రిలో ఆమె సేవలు లేని లోటుగా కనబడుతుందన్నారు. అయితే ప్రతి ఉద్యోగస్తులు కూడా పదవి విరమణ తప్పక చేయాల్సిందేనని అన్నారు. పదవి విరమణ చెందుతున్న విమలాదేవి మాట్లాడుతూ మన ప్రభుత్వ ఆసుపత్రిలో నేను వచ్చినప్పటి నుంచి నాకు అన్ని రకాలుగా సహకారం అందించిన మన ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ సిబ్బంది రామ్మోహన్, పద్మావతి, కృష్ణ ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## కుందూనదిలో మునిగి వ్యక్తి మృతి కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



గొర్రెలను మేపుకోవడానికి వెళ్లుతూ ప్రమాదవశాత్తు కుందూనదిలో మునిగివ్యక్తి మృతి చెందిన సంఘటన బుదవారము ఉదయం రేవనూరులో చోటు చేసుకుంది. వివరాలోకి వెళ్లితే కోవెలకుంట్ల మండలంలోని రేవనూరు గ్రామానికి చెందిన గంట గాళ్ల బాలుడు కుమారుడు జయవర్ధన్(22) బుదవారము ఉదయము ఎప్పటిలాగే గొర్రెలను మేపుకోవడానికి ఉపక్పలూరు పంట పొలాలలోనుండి కుందూనది అవతలి ఒడ్డుకు తీసుకుని వెళ్లుతుండగా గొర్రెలతో పాటు తాను అవతలికి దాటుతుండగా నదిలో నీటి ప్రవాహము అదికముగా ఉండటముతో ప్రమాద వశాత్తు నీటిలో మునిగాడు. దీనితో విషయం తెలుసుకున్నతల్లిదండ్రు బందువులు కుందూలో గాలించి జయవర్ధన ్ మృతదేహాన్ని బయటకు తీశారు చేతికి వచ్చిన కుమారుడికి కుందూనది పొట్టన పెట్టుకోవడముతో వారు కన్నీరు మున్నీరుగా విలిపించారు.

## మస్జీద్ స్థలాన్ని అక్రమించిన వారు వెంటనే ఖాళీ చేయాలి



**నంద్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల గాంధీచౌక్‌లో గల ఖురేష్ మస్జీద్ స్థలాన్ని అక్రమించిన వారు దానిని వెంటనే కాళీ చేయాలని ముస్లీం మత పెద్దలు కోరారు. బుదవారము గాంధీచౌక్ లో గల ఖురేష్ మస్జీద్ నందు ముస్లీం కమిటీఅద్యక్షులు యస్.బి.ముస్తాక్ విలేకర్లతో మాట్లాడుతూ2010లో బషీర్ కి 3 సంవత్సరాలకు ఈ స్థలం లీజుకు ఇవ్వడము జరిదిందన్నారు. తను లీజ్‌కు తీసుకున్న మూడు సంవత్సరాలు పూర్తికావడమే కాకుండా ఇప్పటికి 12సంవత్సరాలుఅవుతుందన్నారు. ఇప్పటి వరకు బాడుగ కట్టపోవడమే కాకుండా స్థలాన్ని రెన్యువల చేయలేదని ఖాళీ కూడా చేయటము లేదన్నారు. ఈ రోజులు ఉదయం ఒక పత్రికలో మేము దౌర్జన్యము చేస్తున్నట్లు రాయడము చాలా బాదాకరమని అన్నారు. అ స్థలాన్ని డెవలప్ చేసి ముస్లీం అబివృద్దికి పాటుపడడానికి మేము ప్రయత్నిస్తున్నామన్నారు. అ స్తలము మా తాత వారు ఇచ్చేనదే దాన్నిమేము లీగల్ ద్వారా వెళ్లి స్థలం మాదే అని నిరూపించుకుంటామనిచెప్పారు. ఈ సమావేషములో ఉపాద్యాక్షులు యూనుస్‌మునీర్ , హాఫిజ్ఈశాక్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరం ఆదర్శపాఠశాలలో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**రుద్రవరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



రుద్రవరం ఆదర్శపాఠశాల నందు 2025-2026 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడిందని పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు బుధవారం తెలిపారు. అర్హత గల విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి మే 22 చివరి తేదీ అన్నారు. పదవతరగతి పాసైన విద్యార్థులందరు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. దూర ప్రాంతాల విద్యార్థులకు హాస్టల్ సదుపాయం కలదన్నారు. మే22లోపు ఆన్‌లైన్ అప్లికేషన్ పూర్తి చేయాలన్నారు. ఓసి, బిసి అభ్యర్థులు రూ.200, ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు రూ.150 ఆన్‌లైన్‌లో చెల్లించి దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఇసి, ఎంఇసి గ్రూపులు ఉన్నాయన్నారు. ప్రవేశములు పదవతరగతి మార్కుల అధారంగా నిబంధనలమేరకు ఎంపిక చేస్తామన్నారు. ఈ ఏడాది ఇంటర్‌పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. కళాశాలలో అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది ఉన్నారన్నారు. రుద్రవరం మండలంలోని పదవతరగతి పాస్ అయిన విద్యార్థులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ ఏడాది ఇంటర్‌లో 945, 931, 928, 922, 916 ఇలా మంచి మార్కులు చాలా మంది విద్యార్థులకు వచ్చాయన్నారు. కార్పొరేట్, ప్రైవేటుకు ధీటుగా ఫ్యాకల్టీ ఉందన్నారు. రుద్రవరం మండలంలో పది పాసైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరములకు ప్రిన్సిపాల్ 9849215838, సిబ్బంది నిర్మల 9052577016 సెల్‌నెంబర్లకు సంప్రదించాలని సంగెపునాగేశ్వరరావు కోరుతున్నారు.

## మధ్యలో అగిన హౌసింగ్ నిర్మాణాలను పూర్తిచేసుకోవాలి



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 30, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలోని బానకచర్ల, చెలిమిల్ల, జూటూరు, పాములపాడు గ్రామాల్లోని హౌసింగ్ లబ్దిదారులు మధ్య అగిన ఇంటి నిర్మాణాలను త్వరగతిన పూర్తిచేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఎంఎస్‌వి రాజు, ఎంపీడిఓ చంద్రశేఖర్ లబ్దిదారులకు సూచించారు. మధ్యలో అగిన నిర్మాణాలను వారు పరిశీలించి ఆర్‌సి, ఆర్ఎల్ వివిధ స్టేజిల్లో నిలిచిన పోయిన నిర్మాణాలను పూర్తిచేసుకున్నట్లయితే హౌసింగ్ అధికారులు వెంటనే బిల్లులు చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని సూచించారు. అనంతరం చెలిమిల్ల సచివాలయాన్ని తనిఖీచేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## క్రియేషన్ బిల్డింగ్ ప్రారంభం



**వెలుగోడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్తః** మండల పరిధిలోని మోత్కూరు గ్రామ హిందూ స్మశానవాటిక యందు క్రియేషన్ బిల్ ్డంగ్‌ను యువ నాయకులు ముడిమేల సుధాకర్‌రెడ్డి, వై సుధాకర్‌రెడ్డి, రామనాయుడులు ప్రారంభించారు. ఈ సందర ్భంగా వారుమాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సహకారంతో క్రియేషన్ బిల్ ్డంగ్‌నిర్మించడం జరిగిందన్నారు. యువ నాయకుడు ముడిమేల సుధాకర్‌రెడ్డి తనదైన శైలీలో మోత్కూరు గ్రామఅభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తు గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చినా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించడమే కాక గ్రామ ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా తనవంతు కృషిచేయుచున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి రూ.35వేలు విరాళం

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్30, ప్రభాతవార్త:**



బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధి కొరకు నంద్యాలకు చెందిన గంగిశెట్టి తిమ్మయ్య తండ్రి గంగిశెట్టి వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులు అమ్మవారి మీద ఉన్న భక్తితో తమ వంతు విరాళంగా రూ.35వేలు నగదును బుధవారం ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులు, వేదపండితులకు అందజేశారు. అనంతరం దాత కుటుంబ సభ్యులచేత ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహింపజేశారు. తదనంతరం ఆలయం తరుపున దాత కుటుంబ సభ్యులను శాలువ, పూలమాలలతో తగు విధంగా సత్కరించారు. అనంతరం దాతలకు ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనలు పలికారు. ఈ కార్య క్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## అక్షయ తృతీయ సందర్బంగా శ్రీరామచంద్రునికి గంధంతో అలంకారం



**కర్నూలు విద్య, ఏప్రిల్ 30, ప్రభాతవార్తః** పవిత్ర వైశాఖ బహుళ తృతీయ అక్షయతృతీయ సందర ్భంగా హరిచంద్ర శరీన్ నగర్‌లోని శ్రీసద్గురు త్యాగరాజ సీతారామాలయంలో అర్చకులు మాళిగి భానుప్రకాష్ ఆదచవర్యంలో ఉదయాన్నే శ్రీసీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామిల వారికి సుప్రభాతం, మహాభిషేకం, పంచామృతాభిషేకం అనంతరం శ్రీరామచంద్రుల వారికి శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి పూజా విగ్రహాలకు గంధలేపనంతో స్వామివారికి అలంకారం, అష్టోత్తర శతనామ పూజ, మహా మంగళ హారతి, అనంతరం దద్దోజనం (పెరుగన్నం) నైవేద్యం చేసి భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.

## పదవి విరమణ పొందిన ఉద్యోగికి సన్మానం

**క్రిష్ణగిరి, ఏప్రిల్30, ప్రభాతవార్త**



పదవి విరమణ పొందిన తహసీల్దార్ దేవ చంద్రశేఖర్‌కు సహచర ఉద్యోగులు, రెవెన్యూ ఉద్యోగులు కలిసి పూలమాలలు, శాలువాలతో తహసీల్దార్‌కు, ఆయన సతీమణికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమనకు హాజరైన వక్తలు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి జాయిన్ అయిన రోజునే పదవి విరమణ ఖాయం అవుతుందన్నారు. ఉద్యోగ ప్రస్తానంలో వారు చేసిన మంచి, చెడు, పనులు గుర్తుండి పోతాయన్నారు. ఈయన సౌమ్యుడుగా ఉంటూ అందరి మన్ననలు పొందాడన్నారు. మంత్రాలయం, నందవరం, వివిధ ప్రాంతాల్లో పనిచేసి మంచి గుర్తుంపు పొందాడన్నారు. ఈ సన్మాణ కార్యక్రమంలో వి.ఆర్.ఓలు రాజశేఖర్‌రెడ్డివెంకటేశ్వర్లు, నారయణ, నాగరత్నమ్మ, మైమున్నిసా, గిడ్డయ్య, అయ్యన్న, రేషన్ డీలర్లు కోదురూ నారయణ, వెంకటేశ్వరరెడ్డి, తలారులు ప్రసాదు, రెవెన్యూ సిబ్బంది, తహసీల్దార్ కుటుంబసభ్యులు పాల్గోన్నారు.

## అనుమతులున్న విత్తనాలు మాత్రమే విక్రయించాలి

**కొత్తపల్లె, ఏప్రిల్ 30, ప్రభాతవార్తః** ఖరీఫ్



సీజన్ సమీపిస్తున్న సమయంలో అనుమతులు ఉన్న ఎరువులు, విత్తనాలు మాత్రమే విక్రయించాలని ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి ఆంజనేయ పురుగుమందులు, ఎరువుల డీలర్లకు సూచించారు. ఆయన బుధవారం మండల కేంద్రం కొత్తపలి ్ల వ్యవసాయ కారా ్యలయంలో మండల వ్యవసాయ అధికారి కె మహేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర ్భంగ ఆయన మాట్లాడుతు అనుమతులు లేని విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. విత్తనాల రాక గురించి వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. సమావేశంలో బిల్లు, స్టాక్‌మరియు రిజిష్టర్‌ల నిర్వహణ గురించి డీలర్లకు వివరించారు. డిబిటి నందు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు ఈకార్యక్రమంలో ఏఈవో నాగశ్రీ, ఎంపీఈఓ వాజిద్ పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా విగ్రహ ప్రతిష్టా మహోత్సవం



**నందికొట్కూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో శ్రీ సుంకుల పరమేశ్వరి, శ్రీసవారమ్మ, శ్రీఎల్లమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం వసంత ఋతువు వైశాఖ మాస శు:తదయ రోహిని నక్షత్రయుక్త మిధున లగ్న శుభపుష్యరాంశమున వేద పండితుల మంత్రోచ్చరణలతో భక్తిశ్రద్దలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా బసవ జయంతి వేడుకలు



**మంత్రాలయం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో బసవ జయంతి వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. మంత్రాలయంకు చెందిన వీరశైవ లింగాయతులు, జంగమ మహేశ్వరుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. శ్రీ రామలింగేశ్వరస్వామిఆలయంలో ఈ వేడుకలను పురస్కరించుకొని అర్చకులు విశేష పూజలు చేశారు. పంచామృతాభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా మంగళ హారతి తదితర పూజలు చేశారు. శ్రీ బసవేశ్వరస్వామి చిత్రపటాన్ని ప్రత్యేకంగా తయారుచేసిన వాహనంలో ఊరేగించారు. మహిళలు, చిన్నారులు, కళశములతో రాగా మంగళవాయిద్యాలు, డప్పువాయిద్యాల నడుమ నందికోళాటాలతో పురవీధులగుండా ఊరేగించారు. అనంతరం భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎస్ఐ శివాంజిల్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్‌గౌడ్, ఆడిటర్ శంకర్‌స్వామి, ఉపసర్పంచ్ పరమేష్, గాజుల పరమేష్‌గౌడ్, కోటేశ్వరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కిశోర్ వికాస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**కోడుమూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ః**



ఈ నెల 2వ తేది నుంచి 8వ తేది వరకు సమ్మర్ సందర్భంగా నిర్వహించే కిశోర్ వికాస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోడుమూరు సిడిపివో విజయలక్ష్మీదేవమ్మ తెలిపారు. ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో కోడుమూరు ఐసిడిఎస్ పరిధిలోని ఆయా అంగన్‌వాడీల సెంటర్లలో పనిచేసే అంగన్‌వాడీ సపర్‌వైజర్లు, వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు సందర్భంగా అన్ని సెంటర్లల్లో కిశోర్ వికాస్ కార్యక్రమాలను తప్పని సరిగా నిర్వహించాలన్నారు. ఈ కార ్యక్రమాలను నిర్వహించే ముందు ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఒక్కొక్క కమిటిలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు ఉంటారని వీరికి జీఎంఎస్‌కె కన్వీనర్‌గా ఉంటారన్నారు. వీరంతా ప్రతి రోజు ప్రస్తుతం అంగన్‌వాడీ సెంటర్లలో చదివే విద్యార్థులు ఎవరైన డ్రాప్ అవుట్ అయిన వారి గురించి విచారించి తిరిగి వారిని అంగన్‌వాడీల సెంటర్లలో చదివించాలన్నారు. అంతే గాక గ్రామంలో బాల్య వివాహాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, అంతే గాక గ్రామంలో 9 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల పిల్లల జాబితాలను తయారు చేసుకోవాలని, అలాగే 15 నుంచి 19వ సంవత్సరాల పిల్లల జాబితా కూడా తయారు చేసి వారికి గ్రూపులుగా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ క్యాంపులల్లో యుక్త వయస్సులో ఉన్న వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించడమే గాక చట్టాలపై అవగాహన కల్పించడం మన బాధ్యతగా బావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్లు పద్మావతి, సుజాత, మల్లేశ్వరీ, రాజమ్మ, విజయలక్ష్మీ, జరీనా, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ ఆధ్వర్యంలో పాడిరైతులకు అవగాహన

**-రైతులకు అవగాహన కల్పిస్తున్న డా.నారాయణరెడ్డి**




**రుద్రవరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండలపరిధిలోని డి.కొట్టాల గ్రామంలో హెరిటేజ్ డెయిరీ వారి ఆధ్వర్యంలో ఒంగోలు ఏరియా మేనేజర్ డా.నారాయణరెడ్డి పాడిరైతులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ కేంద్రానికి పాలు పోసే పాడిరైతులకు ఉచిత ప్రమాదబీమా రూ.2లక్షలుకల్పిస్తున్నామన్నారు. సబ్ ్సడీగా దాణా అందించడంతో పాటు రైతులకు డెయిరీ తరపున పశువులు కొనుగోలు చేయడానికి డెయిరీ వారి ద్వారా లోను సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యలూరు హెరిటేజ్ డెయిరీ మేనేజర్ వెంకటేశ్వర్లు, డి.కొట్టాల పాలసేకరణ ప్రతినిధి పగిడిమోహన్, పాడిరైతులు, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధం




**నందికొట్కూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** గత కొద్ది రోజులుగా చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం జరుగుతుంది అనే పుకార్లు సికార్లు చేశాయి. అయితే ఎట్టకేలకు చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్దం అయినట్లు నోటీసులు సైతం కౌన్సిలర్లకు అందాయని చర్చించుకుంటున్నారు. ఇందుకు మే నెల 8వ తేదీన ముహూర్థం నిర్ణయమైనట్లు ఒక వర్గం కౌన్సిలర్లు తెలిపారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వైసిపి నుండి గెలిచిన కౌన్సిలర్లు రెండు వర్గాలుగా విడిపోయి ఎమ్మెల్యే వైపు సగం మంది, ఎం.పి. వైపు సగం మంది చేరి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుండి ఇదిగో అవిశ్వాసం ఇదిగో అవిశ్వాసం అంటూ పుకార్లు లేచాయి. అయితే ఎట్టకేలకు మే 8న అవిశ్వాస తీర్మానంపై సమావేశం జరుగుతుందని అందరికి ఇందుకు సంభంధించిన నోటీసులు సైతం వెలువడినట్లు అధికారులు తెలిపారు. దీంతో కౌన్సిలర్ల క్యాంపు రాజకీయాలు ఊపందుకున్నాయి.

## సీనియర్ అసిస్టెంట్‌కు సూపడెంట్‌గా పదొన్నతి

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



కోవెలకుంట్ల మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా పని చేస్తున్న వి.వి.రామ సుబ్బయ్యకు సూపడెంట్‌గా పదొన్నతి లబించిందని యంపిడిఓ వరప్రసాదు చెప్పారు. గత ఏడాది క్రితమే రామసుబ్బయ్య ఇక్కడకు బదవీ మీద రావడము జరిగింది. అయితే ప్రభుత్వం అతనికి పాలనాఅదికారిగా పసదొన్నతి కలి ్పంచడముతో బుదవారము అతనిని రిలీవ్ చేయడము జరిగిందని చెప్పారు. ఈయన అళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో సూపడెంట్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

# మహాత్మా బసవేశ్వర వారి బోధనలు స్ఫూర్తిగా తీసుకోండి : జిల్లా కలెక్టరు



**నంద్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి**

మహాత్మా బసవేశ్వర వారి బోధనలను స్ఫూర్తిగా తీసుకుని సమాజశ్రేయస్సు కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టరు జి.రాజ కుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మహాత్మా శ్రీబసవేశ్వర 892వ జయంతి సందర్భంగా జిల్లా యువజనశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు జి.రాజకుమారి, డిఆర్ఓ రామునాయక్, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణ మూర్తి, వీరశైవనాయకులు, తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ మహాత్మశ్రీబసవేశ్వర బోధనల ద్వారా సమాజ శ్రేయస్సుకు పాటువడాలన్నారు. మహాత్మశ్రీ బసవేశ్వర వారు 12వ శతాబ్దానికి చెందిన వారని, ప్రపంచం, దేశమంతా వారి భావనలు, ఆలోచనల గురించి తెలియజేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంత్సోవాలు నిర్వహిస్తుందన్నారు. జిల్లా విభజన తర్వాత మొట్టమొదటిసారి ఘనంగా మహాత్మబసవేశ్వర 892వ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహాత్మ శ్రీబసవేశ్వర వారు శివతత్వాన్ని బోధించడంతో పాటు శివునికి రూపంలేదు, దేవుడు మనసులో ఉన్నాడన్న విషయాన్ని బోధిస్తూ కుల, మత వివక్షత కోసం పాటుపడ్డారని కొనియాడారు. 12వ శతాబ్దంలో వర్ణాంతర వివాహాలు చేయడంతో పాటు స్త్రీ, పురుష బేధ నిర్మూలన కోసం కృషిచేశారన్నారు. అన్ని కులల వారు ఒకే చోట కూర్చొని భోజనం చేసే సాంప్రదాయాన్ని వీరి సమయంలో ప్రవేశపెట్టారన్నారు. అప్పటి నుంచే కులవివక్షతను కూకటివేళ్లతో తొలగించడానికి కృషిచేసినట్లు కలెక్టర్ తెలిపారు. దేశమంతా లింగాయత ధర్మవ్యాప్తి కోసం కృషి చేశారన్నారు. వీరుసుమారుగా 64లక్షలకు పైగా ప్రవచనాలు రాయడం ద్వారా విశ్వ గురువుగా ఖ్యాతి చెందారన్నారు. మహాత్మ బసవేశ్వర వారి ప్రవచనాల మార్గం ద్వారా ఉన్నతమైన మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలన్నారు. అంతకు ముందు బసవేశ్వర గుడిపూజారి సాంబయ్య, నేషనల్ కళాశాల లెక్చరర్ మల్లికార్జున, బసవేశ్వర ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వీరశైవ సంఘం నాయకులు జిల్లా కలెక్టరును శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు.

# క్రీడలకు పుట్టినిల్లు గా ఆత్మకూరు

**: శ్రీశైలం నియోజకవర్గం క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రత్యేక అభినందనలు**

**: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో క్రీడల అభివృద్ధి**

**ఆత్మకూరు ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైలం నియోజకవర్గం క్రీడలకు పుట్టినిల్లుగా ఆత్మకూరు ప్రాంతం నిలిచిందని స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నా పేర్కొన్నారు బుధవారం విజయవాడ హజ్ హౌస్ లో ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ చైర్మన్ హాసన్ భాషను స్పోర్ట్స్ క్లబ్ బృందం మర్యాదపూర్వకంగా కలిసి పూల పుష్పం దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు అనంతరం స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో ఆత్మకూరు ఎన్టీఆర్ కె వి కె స్టేడియంలో జరుగుతున్న క్రీడల విషయాన్ని తమ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలియజేశారు రాష్ట్ర వ్యాప్తంగా స్పోర్ట్స్ క్లబ్ సేవలు విస్తృతంగా కొనసాగించి ప్రతిభావంతులు ఉన్న క్రీడాకారులను వెలిగి తీసి గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడలను ప్రోత్సహించడం జరుగుతుందని వివరించారు రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారులకు మంచి ప్రోత్సాహాన్ని అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రివర్యులు యువ నాయకుడు నారా లోకేష్ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో మరియు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ క్లబ్ అథారిటీ చైర్మన్ గా అనిమిని రవి నాయుడును నియమించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు క్రీడాకారులకు అందిస్తున్న సేవల్ని గుర్తుపెట్టుకుని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ పసిఫిల్ మున్నాను ప్రత్యేకంగా అభినందించారు వీరి వెంట ఆత్మకూరు వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ నిమ్మి కృష్ణ యాదవ్ స్పోర్ట్స్ క్లబ్ బృందం తదితరులు పాల్గొన్నారు,



# మే 4న నీట్ యూజి-2025 పరీక్ష సందర్భంగా హెల్ప్ డేస్క్ ఏర్పాటు

**-సందేహాల నివృత్తి కోసం విద్యార్థులు హెల్ప్ డేస్క్ నం.08518277305 : జిల్లా కలెక్టర్**

**కర్నూలు విద్య, ఏప్రిల్ 30, ప్రభాతవార్తః**

మే 4వ తేదిన నీట్ యూజి-2025 పరీక్ష సందర్భంగా కలెక్టరేట్‌లోని ల్యాండ్ లైన్ నం.08518277305తో హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. మే 3, 4 తేదిల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ హెల్ప్ డేస్క్ పనిచేస్తుందని విద్యార్థులు ఏవైనా సందేహాలు, ఇతరత్రా ఏదైనా సమాచారం కోసం హెల్ప్ డేస్క్ నం.08518277305కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ సూచించారు.

# ఘనంగా బసవ జయంతి వేడుకలు



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

ఆలూరు పట్టణంలో 892వ బసవజయంతి వేడుకలు బుధవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఎద్దులబండ్లపై శ్రీబసవేశ్వర చిత్రపటంను ఉంచి ఆలూరులో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భీమలింగేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు మల్లికార్జునస్వామి, ఎర్రిస్వామిల ఆధ్వర్యంలో స్వామికి రుద్రాభిషేకం, కుంకుమార్చన, బిల్వఅభిషేకం నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణచేశారు. ఈ కార్యక్రమంలో బిళెహల్ మల్లికార్జునస్వామి, గౌసిద్దయ్యస్వామి, శివరుద్రయ్యస్వామి, యుగేందర్‌స్వామి, విశ్వేశ్వరయ్య స్వామి, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు. బసవజయంతిని పురస్కరించుకుని వీరభద్రస్వామి వేషధారణతో మల్లికార్జునస్వామి, రమేష్‌స్వామిలు అందరినీ ఆకట్టుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్-2025 పరీక్ష

**కర్నూలు విద్య, ఏప్రిల్ 30, ప్రభాతవార్తః**

పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించే పాలిసెట్-2025 ప్రవేశపరీక్ష బుధవారం 30-04-2025న ప్రశాంతంగా ముగిసింది. ప్రభుత్వ పాలిటెక్నికల్ ఫర్ మైనారిటీస్ కళాశాల ప్రిన్సిపాల్, పాలిసెట్-2025 జిల్లా సమన్వయకర్త ఓ శ్రీదర్ మరియు జివి ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కర్నూలు మరియు ఆధోని కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 7366 మందికి గాను 6442 మంది, 87.45 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. పాలిసెట్-2025 కర్నూలు డిస్ట్రిక్ అబ్జర్వర్‌గా ఎస్‌బిటిఈటి ఏపీ నుంచి డిప్యూటి డైరెక్టర్ డా.బి నాగేశ్వర్‌రావు మరియు టౌన్ అబ్జర్వర్ టి శ్రీనివాసులు హెచ్‌ఈసిఈఎస్ పర్యవేక్షణ చేయడం జరిగింది.

# ఘనంగా బసవ జయంతి వేడుకలు



**హుళగుంద ఏప్రిల్ 30, ప్రభాతవార్తః**

బుధవారం బసవ జయంతి వేడుకలను వీరశైవ లింగాయతు ల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు అంగరంగ ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన హుళగుందలోని బసవేశ్వరస్వామి చిత్ర ప టానికి భక్తులు పూలమాల లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మహిళలు, చిన్నారుల కళనలతో బసవేశ్వరస్వామి చిత్రపటాలను, ఎద్దులను గ్రామ పుర వీదుల్లో ఊరేగించారు. కర్నాటక సంప్రదాయాలను వుణికి పుచ్చుకున్న స్థానిక ప్రజలు బసవేశ్వరుడిగా కొలిచే ఎద్దులకు ప్రత్యేక అలంకరణ చేసి వీదుల్లో ఊరేగించి ప్రతి ఏటా బసవ జయంతిని ఘనంగా చేసుకోవడం ఇక్కడ ఆనవాయితిగా వస్తుంది. ఇందులో భాగంగా బుధభారం ఇళ్లల్లో ఎద్దులను ప్రత్యేక అలంకరణ, పూజలు చేసి, నైవేద్యం సమర్పించారు. అనంతరం మహిళలు కళనలు పట్టి ఊరేగింపులో పాల్గొన్నారు. ఇక్కడి ప్రజలు ఈ బసవ జయంతి పండుగను అత్యంత మంచి రోజుగా ఎంతో ప్రాధాన్యం ఇచ్చి పెళ్లి గృహ ప్రవేశలాంటి శుభకార్యలు కూడా నిర్వహిస్తారు.

# ఘనంగా సయ్యద్ షా వలి ఉరుసు



**బేతంచెర్ల, ఏప్రిల్30, ప్రభాతవార్త:**

పట్టణ సమీపంలోని హెచ్ కొట్టాల వద్ద కొలువైన సయ్యద్ షా వలి ఉరుసు ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. మంగళవారం రాత్రి 10గంటల నుండి గంధం కార్యక్రమం బేతంచెర్లలోని గౌరుపేట నుండి దర్గా వరకు మేళతాళాలు, పక్కీర్ల బృందం, ఖావ్వాలి పాటల మధ్య కొనసాగింది. అనంతరం దర్గా నిర్వాహకులు స్వామివారికి గంధం ఎక్కించారు. ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని వివిధ రూపాల్లో మొక్కులు తీర్చుకున్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ వ్యతిరేకం...: జేఏసీ

**- పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన ముస్లీం మైనార్టీ**

**వెలుగోడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్తః**



మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ చట్టంకు వ్యతిరేకంగా బుధవారం నిర్వహించిన ర్యాలీ విజయవంతమైంది. ముందుగా పహాల్గాం టెర్రరిస్టుల దాడిలో అమరులైన భారతదేశ ముద్దు బిడ్డల ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని జాయింట్ యాక్షన్‌కమిటీ కన్వీనర్ మౌలాన జావద్ ఆహమ్మద్, సిపిఎం నాయకులు రాజశేఖర్ అన్నారు. బుధవారం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ విజయవంతమైంది. ర్యాలీ పాతబస్టాండ్ మర్కస్ మసీదు నుండి ప్రారంభమయి మదిన సెంటర్ చేరుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మైనార్టీల హక్కులను అణిచివేయాలనే ఉద్దేశ్యంతో దేశంలో ఇలాంటి నల్ల చట్టాలు తెస్తుందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశంలోని ముస్లీం మైనార్టీలకు హిందువులకు మధ్య విబేధాలు సృష్టించి రాజకీయ లబ్దిపొందాలనుకోవడం దురదృష్టకరం అన్నారు. బిజెపి ప్రభుత్వం హిందువుల మీద ప్రేమ ఉంటే హిందువుల కోసం ఏమిచేశారని తెలిపారు. నోట్ల రద్దు, జీఎస్టీ, రైతులకు నష్టం కలిగించే నల్ల చట్టాలు తీసుకువచ్చి భారతదేశ ప్రజల నడ్డి విరిచారన్నారు. దేశ ప్రజల సంపదను దోచుకొని కార్పొరేటర్లు అధాని, అంబాలనీలకు దోచిపెడుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం, మంత్రులు రాజ్యాంగానికి వ్యతిరేకంగా పాలన సాగిస్తున్నారు. వక్ఫ్ సవరణ చట్టాని వెంటనే రద్దుచేసి ముస్లీం మైనార్టీల హక్కులను రక్షించాలన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో దేశ ప్రజలు బిజెపి పార్టీకి బుద్ధి చెప్పినా సిగ్గులేకుండా ఇతర పార్టీల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. పట్టణంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఆత్మకూరు సురేష్‌కుమార్ రెడ్డి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎం అబ్దుల్ కలాం, కో కన్వీనర్లు మౌలాన మహబూబ్ రహిమాన్, హిదాయత్ అలీఖాన్, మోమిన్ రసూలు, డాక్టర్ జాకీర్ వుశేన్, ఇలియాస్ ఖాన్, రఫీ, సాబిర్ వుశేన్, వలి, టైలర్ సయ్యద్, మహమ్మద్ ఖాన్, లాయర్ సిద్దిఖ్ మండలంలోని అన్నిగ్రామాల ముస్లీం మైనార్టీలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నగరంలో ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్తః**

కర్నూలు నగరంఒలని బంగారు పేట శ్రీరామథియోటర్ వద్ద గల సర్కిల్‌ను కర్నూలు నగర కార్పొరేషన్ వారు శ్రీబసవసర్కిల్‌గా నామకరణం చేసినందున శ్రీబసవ సర్కిల్‌లో బసవ జయంతి సందర్భంగా నగరంలోని వీరశైవ ఐక్యవేదిక అధ్వర్యంలో వీరశైవులు మహాత్మ బసవేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వీరశైవ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కర్నూలు నగరంలో మహాత్మ బసవేశ్వరసర్కిల్ కాలనీ పోరాడుతున్నామని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సహకారంతో తమ కల నేరవేరిందన్నారు. దీంతో వీరశైవ సమాజం మంత్రి టీజీ భరత్‌కు ఎంతో రుణపడి ఉంటుందదని తెలిపారు. అలాగే శ్రీబసవ సర్కిల్‌ను అభివృద్ధి చేయడంలో బసవేశ్వర విగ్రహస్థాపనలో కూడ ప్రభుత్వ సహకారం కావాలని మంత్రిని కోరారు. ఈకార్యక్రమంలో వీరశైవ ఐక్యవేదిక నాయకులు ఏజి మల్లిఖార్జునప్ప, ఎస్వీ శివరాజు, జి చంద్రశేఖరప్ప, శెట్టి వీరశేఖరప్ప, జంగం విశ్వేశ్వరయ్య, జె మల్లిఖార్జునయ్య, వీరశైవగమా అపురోహితులు పిఎం యాగంటయ్యస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సుంకులమ్మ అవ్వ విగ్రహా ప్రతిష్ట మహోత్సవం



**ఆస్పరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీసుంకులమ్మ అవ్వ విగ్రహా ప్రతిష్ట, కలశస్థాపన మహోత్సవం బుధవారం అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు ఉదయం అమ్మవారి ఆలయంలో అర్చకులు శ్రీసుంకులమ్మ అమ్మకి కుంకుమార్చన , పంచామృతాభిషేకం, గంగపూజ, ఆకు పూజ, బ్రహ్మీ ముహూర్థమము నందు ప్రాత:కాల పూజ నూతన విగ్రహానికి అభిషేకం, అమ్మవారికి ప్రాణ ప్రతిష్ట, గోపురం కళస ప్రతిష్ట పూర్ణాహుతి, హా మంగళహారతి , తీర్థ ప్రసాద తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన వితరణ చేశారు.

**శ్రీ సుంకులమ్మ అవ్వను దర్శించుకున్న ఎమ్మెల్యే విరుపాక్షి:**

మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో జరిగిన శ్రీ సుంకులమ్మ అవ్వ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి,సర్పంచ్ హరికృష్ణ, వైసిపి మండల కన్వీనర్ బసవరాజు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి.మౌనిక, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విశ్వజిత్ ట్రేడర్స్‌తనిఖీ

**కోడుమూరు,ఏప్రిల్ 30, ప్రభాతవార్త ః**



స్థానిక విశ్వజిత్ ట్రేడర్స్‌ను బుధవారం కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణంలో వివిధ రకాల కంపెనీలకు సంబంధించిన విత్తన అమ్మకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ప్రారంభమయ్యే ఖరీఫ్ సీజన్ సందర్భంగా రైతులు సాగు చేసే వివిధ పంటలకు వినియోగించే విత్తనాలను ప్రభుత్వం సూచించిన ధరలకే విక్రయించాలన్నారు. దుకాణాలల్లో ప్రభుత్వం గుర్తించిన విత్తనాలనే విక్రయించాలని, ఎవరైన దుకాణాలల్లో లూజ్ విత్తనాలను,నాసిరకం విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేగాక విత్తనాల విక్రయాలతో పాటు అదనంగా మరో కంపెనీలకు సంబంధించిన మందులను అప్పగించరాదన్నారు. ప్రతి దుకాణంలో రైతులకు విక్రయించే వాటికి సంబంధించిన ధరల సూచి పట్టీకలను ఉంచాలని సూచించారు.

# ముస్సిపల్ కార్యాలయ టాయిలెట్స్‌లో కంపు...కంపు..!



**- బాత్రూంలోనీరు లేక వెదజల్లు తున్న దుర్గంధం**

**నంద్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల మున్సిపాల్టీపరిధిలో ఎక్కడ ఏ పారిశుద్ధ్య లోప సమస్య ఏర్పడిన నివారించేది మున్సిపాల్టీ వారే. అలాంటి మున్సిపాల్టీ వారి కార్యాలయం అన్ని విషయాల్లో అందరికీ ఆదర్శంగా ఉండాలి. అయితే నంద్యాల మున్సిపాల్టీ ఇందుకు భిన్నంగా ఉంది. మున్సిపల్ కార్యాలయంలోని టాయిలెట్స్‌లో కంపును భరించలేక అధికారులు సిబ్బంది అందులోకి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. విధిలేని పరిస్థితుల్లో ముక్కులు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. వారం రోజులుగా బాత్రూంలో నీరు లేక కంపు కొడుతున్నప్పటికి సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు, సంబంధిత సిబ్బంది పట్టించుకోలేదు. మహిళా సిబ్బంది పరిస్థితి వర్ణనాతీతం. నంద్యాల మున్సిపాల్టీ కార్యాలయంలోని కంపును పరిష్కరించలేని వారు విశాలమైన పరిధిగల నంద్యాల మున్సిపాల్టీలో సమస్యలను ఎలా పరిష్కరిస్తారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయంలోని బాత్రూంలకు నీరు సరఫరా కాక పదిరోజులు గడుస్తున్నా సంబంధిత మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. ఈ కంపుపై ప్రజల్లో తీవ్ర చర్చలు కొనసాగక ముందే మున్సిపల్ కార్యాలయంలోని బాత్రూంల కంపు సమస్యను పరిష్కరించుకోవాల్సి ఉంది. లేకుంటే మీ కార్యాలయంలోనే కంపు పెట్టుకుని మున్సిపాల్టీలో పారిశుద్ధ్యలోపం, తదితర సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ప్రజలు అధికారులను నిలదీసే అవకాశముంది.



# యాలూరులో ఘనంగా పెద్దమ్మ జాతర పూజలు చేసిన మంత్రిఫరూక్



**యాలూరు(నంద్యాల)ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిది:**

గోస్పాడు మండలంలోని యాలూరులో పెద్దమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలకు రాష్ట్ర న్యాయశాఖ, ముస్లీసంక్షేమశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఈవసందర్భమగా స్థానిక



తెలుగు దేశం నాయకులు గుంగుల శంఖరరెడ్డి నేతృత్వంలో బారీ స్వాగతము లబించింది. అనంతరము అయన పూజలో పాల్గొన్నారు ఈసందర్భముగా మంత్రి గ్రామంలో ఇంటింటికి తిరిగి తెలుగు దేశం నాయకులను పేరు పసేరున పలుకరించారు. ఇక్కడి పెద్దమ్మతల్లి దీవెలనలు గ్రామానికి కులుగాలన్నారు.

# డ్రగ్స్ మందులపై అవగాహన సదస్సు



**పత్తికొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

మెడికల్ యాజమాన్యం వారితో పత్తికొండ సబ్ డివిజన్ నందు ఎన్ఆర్ఎక్స్ డ్రగ్స్ మందులపై అవగాహన మరియు ప్రిస్క్రిప్షన్ ఆఫ్ వాయిలేషన్ డ్రగ్స్ గురించి యాజామాన్యంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగల్ ఎస్సై సుజన్‌కుమార్, అర్బన్ సి.ఐ.జయన్న మాట్లాడుతు డ్రగ్స్ అంటే నార్కోటిక్ మరియు సైకోట్రోపిక్ ఔషదాలు, వాటిని డాక్టర్ స్పెషల్ ప్రిస్కిప్షన్ పై మాత్రమే విక్రయించాలి. అయితే కొన్ని దుకానాలలో ఈ మందులు ప్రీస్కిప్షన్ లేకుండానే అమ్మడం చూస్తున్నామని ఇది చచాల ప్రమాదకరమన్నారు. అంతే కాక ఇది చట్ట విరుద్దమన్నారు. రోగుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందని తెలిపారు. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ ప్రకారం మీ లైసెన్స్‌లు రద్దు కావచ్చునని, కేసులు, జరిమానాలు విధించబడ వచ్చునని తెలిపారు. కావున డాక్టర్ రాసిన మందుల చీటిపైనే మందులు ఇవ్వాలని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పత్తికొండ మెడికల్ అసోషియేసన్ అధ్యక్షుడుసి.నాగరాఘు, ఉపాధ్యాక్షుడు నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ రివ్యూ మీటింగ్

**బనగానపల్లె, ఏప్రిల్30, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ జిల్లా అధికారి భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. బుధవారం జరిగిన సమావేశంలో భాస్కర్ నాయుడు మాట్లాడుతూ ఉపాధి కూలీల పనిదినాలు పెంచాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిబ్బందిని ఆయన హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ఏపీవో ప్రతాప్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటు వ్యాధి గ్రస్తుల ప్రాణాలు కాపాడిన వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యులు

**- హృదయానికి స్టెమీతో అభయం...**

**వెల్దుర్తి, ఏప్రిల్30, ప్రభాతవార్త**

గుండెపోటు వ్యాధి గ్రస్తుల ప్రాణాలు కాపాడిన వైనం మండల కేంద్రమైన వెల్దుర్తి సిహెచ్‌సిలో చోటుచేసుకుంది. గడచిన 30 రోజుల్లో వెల్దుర్తి పట్టణానికి చెందిన 64 సంవత్సరాల పి.నాగరాజు, గోవర్దనగిరికి చెందిన 36 సంవత్సరాల తపా పరి నాగార్జున, అల్లుగుండు గ్రామానికి చెందిన 64 సంవత్సరాల లక్ష్మమ్మలు వెల్దుర్తి సిహెచ్‌సికి ఛాతినొప్పితో చేరారు. అయితే ఈ ముగ్గురిని సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్.బాలచంద్రారెడ్డి పర్యవేక్షణలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్.సోమశంకరవర ప్రసాద్ ఈసీజీ పరీక్షలు నిర్వహించి గుండెపోటును గుర్తించి వారి ప్రాణాలు కాపాడేందుకు వెనువెంటనే ఎలక్సిమ్ అను ఇంజెక్షన్‌ను సకాలంలో ఇచ్చారు. దీంతో వారి ప్రాణాలు నిలిచాయి. వారి ఆరోగ్యం నిలకడగా ఉంది. గుండెపోటు వస్తే ప్రాణాలు కాపాడడం కష్టంగా ఉన్న తరుణంలో ఇక్కడ డాక్టర్.సోమశంకరవర ప్రసాద్ వైద్యసేవలకై వచ్చిన వారిని వెంటనే గుర్తించి వారికి సరైన సమయంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడి ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు అధైర్యపడవద్దని ఛాతి నొప్పి వస్తే వెంటనే వెల్దుర్తిలోని సిహెచ్‌సి (ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం)వైద్యశాలకు తీసుకురావాని వారు కోరారు. హృదయానికి స్టెమీతో అభయం లభిస్తు ందన్నారు.

